విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, ఆగస్టు 2023

55వేల ఎకరాలను సాగులోకి తీసుకురావాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఎంపీ ఆర్ డ్యామ్ కింద జీడిపల్లి రిజర్వాయర్ దగ్గర ఉన్న 55 వేల ఎకరాలను వెంటనే సాగులోకి తీసుకురావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉరవకొండ నియోజకవర్గ పీఏ బిఆర్ కింద కుడి, ఎడమ ప్రాజెక్టులకు దానిపైన,ఎన్టీఆర్ డ్యామ్ కింద జీడిపల్లి రిజర్వాయర్ దగ్గరలో 55,000 ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. 2017 అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా 899. 60 మంజూరు చేయించిందన్నారు. అముదాల గ్రామంలో డ్రిప్ ఇరిగేషన్ కోసం బిందు సేద్యం సంబంధించిన మెటీరియల్ మూల పడిందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఎటు వంటి ఉపయోగం లేకుండా ద్రోహం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 899.60 కోట్లను వెంటనే మంజూరు చేసి 55 వేల ఎకరాల భూమిని యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. అందరిని మా దగ్గర ఉన్న మూల్యు నుంచి మది మళ్ళ నుంచి కూడా ఎత్తిపోయడానికి అవకాశం ఉందన్నారు. చలివేముల కుదేరు మండలంలో సర్వే నెంబర్ 1188 భూమిలో తాసిల్దార్ ఆ భూములను పేదలకు ఇవ్వాలన్నారు. భూమిలోకి ఎవరు పోకూడదు అని బోర్డు పెట్టడం జరిగిందన్నారు. ఇటువంటి బోర్డులను లెక్క చేయమని ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఉద్యమం చేస్తామన్నారు. స్థానిక సోమనాథ్‌నగర్‌లో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగి రామాంజనేయులు సోమవారం రోడ్డుకు అగడ్డంగా బండలు పాతించడం జరిగిందన్నారు. ఈ విషయమే అధికారుల దృష్టికి తీసుకు పోవడం జరిగిందని వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శికార్యదర్శి మల్లికార్జున, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రామకృష్ణ, టీ.సీ నారాయణస్వామి, బి.రమణయ్య ఉరవ కొండనియోజకవర్గ సహాయ కార్యదర్శి మనోహర్,గూడూరు మండల పార్టీ కార్యదర్శులు నారాయణమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నప్ప యాదవ్, నీళ్ల పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మట్కాతో సంబంధమున్న ఎవర్నీ వదిలేది లేదు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : పేద, సామాన్యుల బ్రతుకులను ఛిద్రం చేస్తున్న మట్కా నియంత్రణే ధ్యేయంగా జిల్లాలో చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీకె.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసుల దాడులు కొనసాగుతున్నాయని, మట్కాతో సంబంధం లేని ఎవరిపైన కూడా చర్యలు తీసుకోవడం లేదన్నారు. తాడిపత్రిలో కూడా మట్కాతో సంబంధమున్న వారిపై మాత్రమే చర్యలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా మట్కాపై పటిష్ఠ చర్యలు చేపట్టామని, మట్కాతో సంబంధ మున్న ఎవర్నీ వదలమని, అలాంటి వారిని ఉపేంక్షించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు శివన్న, చెన్నా రాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు విజయభాస్కర్, మాజీ సర్పంచ్ మోపిడి గోవిందు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం గద్దర్ పోరాడారని తన ఆట పాటలతో అందరినీ కదిలించారని ప్రశంసించారు. తన గళంతో కోట్లాది మందిని చైతన్యపరిచిన గద్దర్ మృతి తీరని లోటని పేర్కొన్నారు. యువ ఉద్యమకారులలో ఉత్సాహాన్ని ఉరకలు వేసేలా స్టేజ్ ల మీద ప్రోగ్రాములను చేస్తూ.. ఇటు ఉద్యమ సినిమాలకు కూడా ఆయన పాటలు రాశారన్నారు. ఉద్యమ పాటల ద్వారా ఆయన ప్రజలకు ఇంకా త్వరగా చేరువయ్యారని గుర్తుకు చేశారు. గద్దర్ రాసి బండెనక బండి కట్టి పాట ఇప్పటికీ జన హృదయాల్లో నిలిచిపోయిందన్నారు. దేశంలో బడా పారిశ్రామిక వేతలు, మరియు అవినీతి రాజకీయ నాయకులు యొక్క దుర్మార్గాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటలు పాడారని కొనియాడారు. గద్దర్ కు ఉరవకొండ ప్రాంతంలో అవినాభావ సంబంధాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో చాబాల గ్రామంలో 40 రోజులు పాటు విప్లవ గీతాలు, రాజకీయ శిక్షణ తరగతులు ఇవ్వడానికి ఆయన హాజరయ్యారని వారు తెలిపారు. ఆయన నింపిన చైతన్యంతోనే ఉరవకొండ ప్రాంతంలో అనేకమంది యువత వామపక్ష భావజాలానికి ఆకర్షితులయ్యారని కొనియాడారు. ఆయన మృతి దేశంలోనే వామపక్ష పార్టీలకు సానుభూతిపరులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఆయన యొక్క గొప్ప ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, ఉరవకొండ కార్యదర్శి తలారి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు వార్డ్ సభ్యులు అయినా రామాంజనేయులు, గోపాల్ తదితరులు ఈ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. నాగవేణి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లపై అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలన్నారు. పనిచేయని సెల్ ఫోన్లు మాకు అవసరం లేదని ఆశ వర్కర్లతో సంబంధంలేని పనులు చేయించరాదన్నారు. జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా టీబీ, లెప్రసీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నాణ్య మైన యూనిఫామ్ ఆశలకి ఇవ్వాలన్నారు. ఉచిత ప్రమాద బీమా 10లక్షలు ఆశాలకు ప్రభు త్వం చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్‌తో పాటు ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ వర్తింపుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సెలవులు, మెడికల్ లీవులుమంజూరు చేయాలన్నారు. ఆశా వర్కర్లు అనేక సమస్యలతో సతమవు తమవుతున్నారని పని భారం పెరుగుతుందే తప్ప పనికి తగ్గ వేతనం లేదని ఆవేదన చెందారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కలెక్టరేట్ ఎదురుగా ధర్నా ఉధృతం చేయడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

9న ద్విచక్రా వాహనాలు వేలం

విశాలాంధ్ర -బొమ్మనహల్ : మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లోఈనెల 9న బుధవారం ఉదయం 10 గంటలకు మద్యం కేసులు పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు బొమ్మనహాల ఎస్సై శివా తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం ఎక్సైజ్ సూపర్డెంట్ ఆదేశాల మేరకు నాలుగు ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు వేలం వేస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు రూ.3వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలు పాల్గొనాలని ఎస్సై తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆశా వర్కర్లతో గొడ్డు చాకిరీ చేయించుకోవడం ఆపాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఏఐటీయూసీ నాయకులను ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి 1,3వ పట్టణ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లా డుతూ ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. పనికిరాని ఫోన్లు వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. అధికారుల వేధింపులు ఆపాలన్నారు. టి బి, లెప్రసీ సర్వేలు నిర్వహించి ప్రజలకు సేవ చేస్తే వారికి ఇవ్వాల్సిన అలవెన్సులు 4సం,లుగా బకాయి పెట్టార న్నారు. అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పలితం లేదన్నారు. కేంద్రం నుండి వచ్చిన 2వేల కోట్ల టిబి బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం వాడుకొని ఆశా వర్కర్ల పొట్టకొట్టడం సరైంది కాదన్నారు. లెప్రసీకి బడ్జెట్ కేటాయించలేదని అధికారులు సమాధానం ఇస్తున్నారన్నారు. ఇంతకముందు నాణ్యత లేని యూనిఫామ్‌లు ఇవ్వడం వలన ఆశా వర్కర్లు సొంత డబ్బుతో యూనిఫాంలు కొనుకున్నారన్నారు.ఇప్పటికైనా నాణ్యత కలిగిన యూనిఫారాలు వెంటనే ఇవ్వాల న్నారు. ఆశా వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులు కాదంటూ సంక్షేమ పథకాలకు వచ్చేసరికి ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో సంక్షేమ పథకాలు కోతపెట్టడం సరికాదు, ఇప్పటికైనా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా కార్యదర్శి రాజు,ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి, నాయకులు ఫాతిమా, పార్వతి,హసీనా, నరసమ్మ,చిట్టి, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: చేనేత రంగాన్ని మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ యం. గౌతమి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని పోలీస్ కాంప్లెక్స్ లో ఉన్న ఆప్కో శిల్క్ హౌస్ వద్ద 9వ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. 9మంది చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.అంతకుముందు నగరంలోని టవర్ క్లాక్ నుంచి వయా సప్తగిరి సర్కిల్ మీదుగా పోలీస్ కాంప్లెక్స్ వద్దనున్న సిల్క్ హౌస్ వరకు చేనేత నడకను నిర్వహించారు. జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి శ్రీరంగం అప్పాజీ, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, జడ్పి సిఈఓ భాస్కర్ రెడ్డి, ఉద్యాన శాఖ డిడి రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీ పిడి ఫిరోజ్ ఖాన్, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, తొగటవీర క్షత్రియ డైరెక్టర్ ప్రభావతి, మాజీ ఆప్కో డైరెక్టర్ శ్రీనివాసులు, డిఓ బసవరాజు, ఏడీఓలు నరసింహారెడ్డి, మురళీమోహన్, శ్రీనివాసులు, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కష్టాలను తీర్చండి

విశాలాంధ్ర - తాడిపత్రి : మండలంలోని భోగసముద్రం గ్రామ పంచాయతీ అయ్యవారి పల్లి తండాలో మంచినీటి కష్టాలను తీర్చాలని సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, బంజారా గిరిజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు ఎం. రాంబాబు నాయక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం స్పందనలో తాసిల్దార్ మునివేలుకు వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు జల్ జీవన్ మిషన్ కింద కోట్లు ఖర్చు చేసి ఇంటింటికి కొళాయి అందజేస్తూ ఉంటే, కానీ అయ్యవారిపల్లి తండాలో దీనికి విరుద్ధంగా మంచినీటి కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామంలో ఆరు నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. కానీ ఆ ట్యాంకులకు నీరు పంపిణీ, ట్యాంకులు శుద్ధి చేయడం, మరమ్మతులు చేయడం తదితర సమస్యలను అధికారులు పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై సచివా లయ సిబ్బందికి, అధికారులకు ఎన్ని మార్లు మొరపెట్టు కున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని అధికారు లను, ప్రభుత్వాన్ని కోరారు. బంజారా గిరిజన సమాఖ్య నాయకులు గోవిందమ్మభాయ్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తి విఫలం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా మెడికల్ మాఫియాకు అడ్డాగా తయారయిందని మెడికల్ మాఫియాను నియంత్రించవలసిన అధికారులే లంచాలకు మత్తులో మాఫియాని పెంచి పోసిస్తునరని' విమర్శలు వస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం, అధికారుల నిర్లక్ష్యం వల్లే మెడికల్ మాఫియాని అనంతపురం అడ్డాగా మారిందని అఖిలభారత యువజన సమాఖ్య అనంతపూర్ నాయకులు సోమవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ మాట్లాడుతూ...అనంతపురం జిల్లాలో మెడికల్ మాఫియా అడ్డాగా మారిపోయిందని, వ్యాధిగ్రస్తుల రోగాన్ని బట్టి ఇష్టానుసారంగా ప్రైవేట్ ఆస్పత్రిలో విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారని, ఎమర్జెన్సీని బట్టి డాక్టర్ నియామకాలు చేస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు. సర్జరీ విఫలం అయితే డబ్బులు కట్టేంతవరకు పేషంట్ డెడ్ బాడీని హాస్పిటల్ లో పెట్టుకుంటున్నా దారుణమైన పరిస్థితి అనంతపురం జిల్లాలో చూస్తున్నామని ఆవేదన చెందారు. నాసిరకం మందులను ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి పది రూపాయల విలువ చేసే మందులను వందల రూపాయలకు అమ్మకం చేస్తున్నారని అదేవిధంగా హాస్పిటల్స్ యాజమాన్యాలు డాక్టర్లు క్లినిక్లు, స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ల పేర్లతో ప్రజల రక్తాన్ని జలగల్లా పట్టిపీడిస్తున్నాయని అవసరం లేకపోయినా అనేక రకాల టెస్టుల పేర్లతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వేలాది రూపాయలు దండుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరల పట్టిక పెట్టవలసి ఉండగా నిబంధనను కాలరాశి 200 రూపాయల టెస్టును 2,000 రూపాయలకు చేయడంతో పాటు మా దగ్గరే టెస్టులు చేపించుకోవాలి, మా దగ్గరే మందులు కొనాలి అంటూ ఫార్మా కంపెనీల నుండి ఏజెన్సీల నుండి ఎక్కువ కమిషన్ వచ్చేటటువంటి మందులను మాత్రమే విక్రయిస్తూ సుప్రీంకోర్టు మరియు కేంద్ర ఆరోగ్య శాఖ ఇచ్చినటువంటి గైడ్లెన్సులు పక్కనపెట్టి ఎక్కువ డోస్ ఉన్నటువంటి మందులను అమ్మడంతో పాటు ప్రాణభీతితో హాస్పటల్లో వచ్చిన పేద ప్రజల ఆశని అవకాశంగా తీసుకుని రక్తం దగ్గర నుండి అన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నారన్నారు. అనేక హాస్పిటల్స్ లాడ్జీలకంటే దారుణంగా సింగిల్ బెడ్ డబల్ బెడ్ కామన్ హాల్ ఏసి రూమ్ లో పేర్లతో 1200 నుండి పదివేల వరకు రూమ్ బిల్లులు వసూలు చేస్తూ వ్యాపారాలు చేస్తున్నాయని పర్యవేక్షించి నియంత్రించవలసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హాస్పిటల్స్ ల్యాబ్లు, మెడికల్ షాపుల యాజమాన్యాలు ఇచ్చే లంచాలకు కక్కుర్తి పడి ప్రజల జీవితాలను గాలికి వదిలేస్తున్నారని పర్యవేక్షణ పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మెడికల్ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి రాకెట్ల రాము, నగరఅధ్యక్షుడు శ్రీనివాస్, నగర ఆఫీస్ బ్యారెరలులికిల్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

యువ ఇంజనీర్ల కలల స్వప్నం

7.25 లక్షల అత్యధిక ప్యాకేజ్
డిజిటల్ బోధన, పరిశోదాత్మక అధ్యాయనం

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : వ్యవసాయ సూక్ష్మ నీటి పొదుపు, పండ్ల తోట రంగంలో దేశంలోనే అన్నదాతలకు ఆదర్శంగా నిలిచిన అనంత రాముదు నెలకొల్పిన అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళా శాల ఉన్నత వికాసం, భవితకు భరోసా, నిష్ణత్తుల సాంకేతిక బోధన, పరిశోదాత్మక అధ్యయనం, క్రీడలు, ఉపాధి కల్పనలో అగ్రగామిగా నిలుస్తూ.. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడే షన్, బహుళ జాతి కంపెనీలలో ఉపాధిని అందిస్తూ విద్యా ర్థుల ఆకాంక్షలను నెరవేరుస్తూ 7.25 లక్షల అత్యధిక ప్యాకేజ్ తో ఉద్యోగ కల్పనను తనదైన ముద్రను నెలకొల్పింది.

యువ ఇంజనీర్ల కలల స్వప్నం : ఎం.సురేంద్ర నాయుడు (నైపుణ్య అభివృద్ధి సంచాలకులు)....యువ ఇంజనీర్లు కలల స్వప్నాన్ని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల పారిశ్రామిక శిక్షణ, ప్రణాళిక కార్యాచరణతో విజయ శిఖరాలను అందిస్తూ 2022-23లో 524మంది విద్యార్థులుకు ప్రాంగణ నియామకాలలో బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగాలు అందించి తల్లిదండ్రుల నమ్మకాన్ని, విశ్వసనీయతను సాధించామన్నారు. ప్రపంచ పారిశ్రామిక సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు దీటుగా విద్యార్థులను నిరంతరం తర్ఫీదు ఇస్తూ..గమ్య సాధనకు నైపుణ్య ప్రమాణాల శిక్షణ,నిపుణుల పరిశోధనాత్మక అధ్యయనం, స్టూడెంట్స్ సమ్మిట్, టెక్నికల్ సింపోజియమ్స్, నూతన ఆవిష్కరణలు, అధునాతన పరిశోధకులుకేంద్రాల,గ్రంథాలయం,డిజిటల్‌పుస్తకాలు,సాంకేతిక సదస్సులు, నియామ కాలు సాధించిన పూర్వ విద్యార్థుల అనుభవాలను అందిస్తున్నారు. 20సంవత్సరాలు ఐటి అనుభవం కలిగిన ఎం .సురేంద్ర నాయుడు(నైపుణ్య అభివృద్ధి సంచాలకులుతో, మల్టీ నేషనల్ కంపెనీలో వస్తున్న మార్పులను వేగవంతంగా అధ్యాయం చేస్తూ .. విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదును ఇస్తున్నారు.

ప్రాంగణ నియామకాలు : 524 (2022-23)....టిసిఎస్: 31, హెచ్ సి ఎల్ 122, ఇంటిల్లి పాట్ 5, హెక్సావేర్ టెక్నాలజీస్ 4, ఐబీఎం 8,డెలాయిట్ 2, రీ న్యూ పవర్ 14, టెక్ మహీంద్రా 102, సదర్లాండ్ 93, కియా 76, మెయిన్ టెక్ 67,సాంకేతిక విద్య బోధన....నిష్ణాతులైన ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అధ్యాపకుల చేత సాంకేతిక విద్య బోధన,,పరిశోధనాత్మక వాస్తవిక విషయాలు అధ్యయనం, నూతన అంశాలపై అవగాహన, నవ్యవిస్కరణలకు చేయూత, బావ వ్యక్తీకరణ, గమ్యంపై మార్గ నిర్దేశం,ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ప్రత్యేక అధ్యాపకులు పర్యవేక్షణ ఉంది. నిరంతర క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలు, మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. విద్యార్థినిలకు ప్రత్యేక ఉమెన్ సెల్ ఏర్పాటు , ఎన్ ఎస్ ఎస్, ఓటమి గెలుపు ను సాదరంగా స్వీకరించి స్నేహపూర్వక సంబంధాలు ప్రత్యేక క్రీడా మైదానం విద్యార్థులకు అందుబాటులో ఉంది.

కొత్త కోర్సులు...ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్,

ఎంసీఏ, డిప్లమాలో మూడు కొత్త కోర్సులు, ఈసీఈలో విఎల్ఎస్ఐ, పాలిటెక్నికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

నిత్య విద్యార్థిగా : అనంత రాముదు(చైర్మన్)....ఆంగ్ల భాష పై పట్టు సాధించి విద్యార్థులకు మార్గ నిర్దేశాన్ని చేస్తూ.. నిత్య విద్యార్థిగా నిరంతర అన్వేషణ సాధిస్తూఉన్నారు. సాధించాలని నమ్మకంతో పాటు సాధన ఉంటే ప్రతి ఒక్కరు విజయ శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులకు సూచిస్తున్నారు.

ఉజ్వల భవితకు భరోసా : ఎం.రమేష్ నాయుడు (డైరెక్టర్) ...యువ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవితకు భరోసాను ఇస్తామన్నారు. క్రమశిక్షణ, విజయ శిఖరాల ప్రణాళిక రూపకల్పన, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, ఆహ్లాద వాతావరణం, పారిశ్రామికశిక్షణతరగతులు, నవ్యవిష్కరణలు, పరిష్కార జ్ఞాన సంపాదన, బహుళజాతి కంపెనీ లలో ఉపాధి కల్పన అందిస్తున్నామన్నారు

5 వేల కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : 75 ఏళ్ళ స్వాతంత్ర్య చరిత్రలో చేనేతల సంక్షేమంపై దృష్టి సారించిన ప్రభుత్వాలే లేవని వారికి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో ఆ రంగం నిర్వీర్యమైపోతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరాములు, ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నేతన్నలతో కలసి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ. కృష్ణకళామందిర్ నుండి టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ విగ్రహం, కార్పోరేషన్ కార్యాలయం వరకు చేనేతల ర్యాలీ కొనసాగింది. మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం అనంతరం చేనేత రంగంగా ప్రధానంగా ఉండేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సరళీకృత విధానాలతో చేనేత పరిశ్రమ నీరుగారి పోయిందని విమర్శించారు. ఆయా ప్రభుత్వాల అనాలోచిన నిర్ణయాలతో చేనేత పరిశ్రమను తీవ్రసంక్షోభ ంలోనికి తీసుకెళ్లాయని ఏకరువు పెట్టారు. పవర్ లూమ్స్ లో చేనేత రకాలు నెయ్యడంతో వీటిని నిరోధించాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అవినీతికి తలొగ్గి చేనేత రంగాన్ని నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. పాలక ప్రభుత్వాలు చేనేత సమస్యలను పరిష్కరించాలని. డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని ,11 రకాల రిజర్వేషన్ చట్టం అమలు చేయాలన్నారు. పవర్ లూమ్స్‌లో చేనేత రకాలు నియంత్రించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు బడ్జెట్లో వెయ్యి కోట్లు,కేంద్ర ప్రభుత్వము 2500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల చేనేత కార్మిక సంఘం నాయకులు గూండా శ్రీనివాసులు, రంగస్వామి, పురుషోత్తము. చింత సాంబ, వెంకట రాముడు,మధు, నారాయణ స్వామి, పులిచెర్ల శేకర,లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, ఉక్కిసుల మల్లికార్జున, ఉమాపతి, మల్లికార్జున, ఎర్రి స్వామి, వడియం పేట సర్పంచ్ పరిసే నాగర్జున,కురవ రామాంజి,నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT DODDABALLAPURA
M.C.NO. 56/2022

BETWEEN:
Sri. H.V. Shivakumar, S/o. Late H.V. Venkataramanappa, Aged about 45 years, R/at #3977, Bestarapet, 5th ward, Doddaballapura Town, Bangalore Rural District. **...Petitioner**
V/s
Smt. Divyashree, W/o H.V. Shivakumar, D/o Late G. Krishnamurthy, Aged about 33 years, R/at Kothapet, Penukonda Town & Mandalam, Sathyasai District, (Ananthapuram District) Andhra Pradesh. **....Respondent**

PUBLIC NOTICE

Whereas the Petitioner has filed the above petition under 13 (1) (i) (i. a) and (i.b) of the Hindu marriage's act 1955 for decree of divorce and you are the respondent in the above case and you may appear before this Hon'ble court **on the 20th day of September 2023, at 11:00 am** in forenoon to answer the claims.
Take notice that, in default of appearance on the day before mentioned the suit will be heard and determined absence by placing as ex-parte.
Given under my hand and seal of the court **on the 7th day of August 2023.**

By order of the Court
Chief Ministerial Officer
Civil Judge (Sr.Dvn) Court
Doddaballapura
Address of the Advocate:
J.B.Dinesh, Advocate,
No. 18, Gadduge complex,
Near Taluk office circle,
Deshadapet, Doddballapura - 561 203

నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలో మొన్న కురుసిన వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మండలంలోని మల్లికేతి, చెర్లోపల్లి, తిమ్మాలాపురం, నాగలాపురం, సోమలాపురం తదితర గ్రామాల్లో రైతులు వేసిన పత్తి పంట పూర్తిగా దెబ్బతిని ఎకరాకు 30వేలు ఖర్చు పెట్టి రైతులు వేస్తే వర్షా ప్రబావంతో 2వేల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నాయని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసల్దార్ కార్యాలయం వద్ద ఏపి రైతు సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో పెట్టిన వేరుశెనగ, మిరప, కంది, కొర్ర, సజ్జ, సన్‌ఫ్లవర్ తదితర పంటలకు పంటల బీమా కూడా రాలేదన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. పై తెలిపిన సమస్యలను పరిష్కరించకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఏపి రైతు సంఘం నాయకులు తిప్పేస్వామి, నరసిహులు, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని మున్సిపల్ ప్రకాశం హై స్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సమావేశం సోమవారం జరి గింది. ఈ సమావేశంలో మిత్రు అందరూ కలుసు కొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని ఆనందించారు. మరల వారి కుటుంబ యోగక్షేమాలను ఒకరికి ఒకరు అడిగి తెలుసుకున్నారు. మిత్రులు అందరూ కలిసి ఎవరికైనా ఏ సమస్య వచ్చినా ఒకరికొకరు సహాయ సహకారాలు అందించు కోవాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారు. మిత్రుడు ఆపద్బా ంధవుడు ఉద్యోగ రీత్యా యూఎస్ లో ఉంటూ పట్టణంలో ఉండే పేద, బడుగు వర్గాల ప్రజలకు ఏ ఇబ్బంది కలిగిన తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎన్నారై కిరణ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. మైదుకూరు అంజనేయులు, రమణ,నరేష్,రవి,రాజేష్ దగ్గు శ్రీని వాసులు, అలీ అక్బర్, జిలాన్, కృష్ణ, ఆది నారాయణ, రామచంద్ర, వీరయ్య, మధు, ప్రభాకర్, శివ, దాదు, కుల్లాయప్ప, రంగ, రామయ్య, సుబ్బారాయుడు, గోపి, భాస్కర్ పాల్గొన్నారు.

రైతులు సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..?

విశాలాంధ్ర బ్యూరో -అనంతపురం : రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి రైతు సంఘం నాయకులు ఆదివారం విజయవాడలో ధర్నాకు బయల్దేరిన నేపద్యంలో వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.అయితే రైతు సంఘం నాయకుల అరెస్టుకు నిరసనగా సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు క్లాక్ టవర్ గాంధీ విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. రైతుకు అన్యాయం జరిగితే వైసీపీ హయంలో కనీసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విరుచుకు పడ్డారు. సీఎం జగన్ రైతులను పోలీసులతో అరెస్టు చేయించడం దారుణమని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ,కౌలురైతులను ముందస్తుగా అక్రమఅరెస్టులు చేయడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని ఏకరువు పెట్టారు. రైతుల పట్ల వైసీపీ ప్రభుత్వ తీరు దుర్మార్గంగా ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు.రైతులు వ్యవసాయం చేసెందుకు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టలేక వ్యవసాయాన్ని వదిలిపెట్టే దుస్థితి సీఎం జగన్ హయంలో నెలకొందని విచారం వ్యక్తంచేశారు. ప్రతి ఏటా అన్నదాతలు నష్టపోతూనే ఉన్నారని పంట పెట్టిన ప్రతిరైతుకు పంటలభీమా, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే సాగు సాయం కింద ప్రతి రైతుకు ఎకరాకు 10 వేల రూపాయలు పెట్టుబడి సాయం ఇవ్వాలని, బాధిత రైతుల అప్పులన్నీ మాఫీచేసి, కొత్త రుణాలు ఇవ్వాలన్నారు.జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని వ్యవసాయ పనులకు ఉపాధి పథకం అనుసంధానం చేయాలన్నారు.రైతుల పక్షాన తమ డిమాండ్ల పై సత్వంమే పరిష్కారం చూపాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతుల మమేకంతో ఉద్యమాలను ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ నారాయణ స్వామి, కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సనప రామకృష్ణ, జిల్లా రైతు సంఘం నాయకులు మనోర,వెంకటనారాయణ, నాగేష,రాము,రమేష్, రవీంద్ర,శివారెడ్డి,నారాయణమ్మ,అరటివేములగోపాల్,సంజీవపురం శేఖర్, దుర్గా, ధను, భాషా, ఏర్రపోతన్న, జోసెప్,లలితమ్మ,సంజీవ రాయుడు, దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం విధ్యార్థుల సమస్యలపై గుంతకల్లు ఆర్డిఓ రవీంద్రకి వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకట్ నాయక్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్‌కుమార్ మాట్లాడుతూ... పెండింగ్లో ఉన్నటువంటి కాస్మోటిక్ చార్జెస్ అదేవిధంగా విద్యార్థి విద్యార్థినులకు అవసరపడే వస్తువులు ప్లేట్లు గ్లాసులు బెడ్షీట్లు ట్రంకు పెట్టెలు మెడికల్ కిట్ బిల్డింగులు పైకప్పు నుండి ఊడిపోయి కింద విద్యార్థుల మీద పడే పరిస్థితి కనబడుతుంది కాబట్టి విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. మెనూ కు అనుగుణంగా చార్జెస్ ఇవ్వాలా అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న నుండి చిక్కులు ఎక్స్పైర్ డేట్లు అయినటువంటి చిక్కులు విద్యార్థులకు ఇస్తున్నారు దీనిపైన కూడా అధికారులు స్పందించి విజిట్ చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ చలో కలెక్టరేట్ ముట్టడిస్తామని తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్పట్టణనాయకులుశ్యామ్,సుధాకర్,వినోద్,అనిల్, పాల్గొన్నారు.

మృతురాలికి 25 లక్షలు ఆర్థిక సాయం అందించాల్సిందే

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : ఇటీవల కొత్తచెరువు మండలం వంగంపల్లి గ్రామంలో రాజేశ్వరి అనే వివాహిత గత నెల 29వ తేదీన గ్యాస్ సిలిండర్ పేలి ఆసుపత్రిపాలై ఆగస్టు 4వ తేదీన కర్నూల్ హాస్పిటల్లో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఈ విషయంపై సిపిఐ నాయకులు జిల్లా మహిళా సంఘం సభ్యులు,కుటుంబీ కులు అందరూ మమేకమై సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, మృతురాలి కుటుంబాల్ని ఆదుకోవాలి, ఎక్స్గ్రేషియా రూ 25 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలి అంటూ కార్యాలయం ముందు నినాదాలు చేశారు అనంతరం కలెక్టర్ అరుణ్ బాబుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ వారు సక్రమమైన సిలిండర్లు ఇవ్వకుండా ప్రజలప్రాణాలతోచెలగాటమాడుతున్నారు ఇది ఇలా కొనసాగితే రాబోయే కాలంలో మరి ఇంతమంది ప్రాణాలు కోల్పోయే అవకాశం లేకపోలేదు కావున ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సీ వారు ప్రతి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి, గ్యాస్ వినియోగించే పద్ధతులు ముఖ్యంగా మహిళలకు తెలిపాలి, దీంతో చాలా మంది ప్రాణాలను రక్షించిన వారవుతారు, ఏజెన్సీ వారు లబ్ధిదారులకు అవగాహన కల్పించకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు, ప్రస్తుత మృతురాలు రాజేశ్వరి కుటుంబానికి నష్టపరిహారంగా చెల్లించాల్సిందే, లేనిపక్షంలో సిపిఐ పార్టీ తరఫున ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు విడతలవారీగా పోరాటం చేస్తామని సిపిఐ నాయకులు డిమాండ్. ఈ కార్యక్రమంలో మృతురాలి భర్త మాధవ రాజు, కూతురు జయలక్ష్మి, సిపిఐ పట్టణ కార్యదర్శి గౌస్లాజం, జిల్లా మహిళా సమితి, సభ్యురాలు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు మా పోరాటాలను కొనసాగిస్తూనే ఉంటామని, చేనేత పరిశ్రమను ఐక్యంతో తాము రక్షించుకుంటామని ఏపీ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జింక చలపతి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కదిరి గేటు వద్ద గల నేతరణ విగ్రహానికి జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా కార్యక్రమ వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం జింకా చలపతి, మధు మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతిపెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమని ఒకప్పుడు మూడు పువ్వులు ఆరుకాయలుగా వెలసిల్లిన ఈ పరిశ్రమ నేడు సంక్షోభంలో కూరుకుపోవడం దారుణమన్నారు. మహాత్మా గాంధీ విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను ఉపయోగించాలని 1921లో పిలుపునివ్వడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఒక మలుపు తిప్పినది మన చేనేత ఉద్యమం అని అటువంటి చేనేత ఉద్యమాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం గా కేంద్రం ప్రకటించడం అర్షణీయమన్నారు. చేనేత పై విధించిన జీఎస్టిని రద్దు చేయాలని 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని పలు డిమాండ్లను వారు తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా చేనేతల బ్రతుకుల్లో అభివృద్ధి కనపడలేదని తెలిపారు. అదేవిధంగా సిపిఎం ఆధ్వర్యంలో కూడా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు అనంతరం చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు మాట్లాడుతూ నేడు చేనేత కార్మికులకు జీవనోపాధి లేక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా పట్టించుకోకపోవడం చేనేత పరిశ్రమను చులకనగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులు ప్రభుత్వాలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి వెంకటనారాయణ,చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, చేనేత నాయకులు శ్రీనివాసులు, ఆదినారాయణ, శ్రీధర్, వీరనారప్ప, సురేష్, వెంకటనారాయణ, మద్దిలేటి, ఎస్కైప్ భాష, అన్నం సూరి, వెంకటస్వామి, ఈశ్వరయ్య, దశరథ, శ్రీరాములు, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ ఆయుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు పోస్టర్ ను ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి : ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలకు టీకాలతో రోగ నిరోధక శక్తిని అందించాలనే లక్ష్యంతో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలు నందు స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో మిషన్ ఇంద్రధనస్సు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సంరక్షణ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి గర్భవతులు మరియు 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి టీకాలు వేసి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 7 వ తేది నుండి 12 వ తేది, సెప్టెంబర్ 11 వ తేది నుండి 16 వరకు మరియు అక్టోబర్ 9 నుండి 14 వరకు ఈ కార్యక్రమాన్ని మూడు విడతలలో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టీఎస్ చేతన్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్వీ కృష్ణారెడ్డి, జిల్లా ఇమ్యునైజేశన్ అధికారి డాక్టర్ కృష్ణయ్య డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, డిపిఎం కులాయప్ప నాయక్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం స్పందన

కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీ రాముల నేతృతంలో సోమందేపల్లి నందు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి కొత్తపల్లి క్రాస్ వరకు ఇటీవల నిర్మించిన రోడ్డు పాత డ్రైనేజ్ను పూర్తి చేసి ఇండ్లను కూల్చివేసి డ్రైనేజీ నిర్మించకుండా వదిలిపెట్టారని, ఇల్లు కోల్పోయిన వారు కనీసం బాత్రూం నిర్మించుకుంటే మీరు పోవడానికి కూడా సరైన మార్గం లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని, అలాగే రోడ్డుకు 24 అడుగుల డివైడర్ను ఏర్పాటు చేశారని, వాటిలో అనుమతి లేకుండా కుల సంఘాల నాయకులు వారి వారి యొక్క విగ్రహాలు ఏర్పాటు చేసుకొనుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కావున డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, కోరుతూ సబ్ కలెక్టర్ లో కార్యాలయంలో పరిపాలన అధికారి రమణకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి, సిపిఐ నాయకులు కిష్టప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

వామపక్ష నాయకుల అక్రమ అరెస్టులు దారుణం

విశాలాంధ్ర - ముదిగుబ్బ : రాష్ట్రంలోని రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనలో భాగంగా వామపక్షాలు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేయడంలో భాగంగా ఆయా పార్టీల రైతు సంఘం నాయకులను కార్యకర్తలను పోలీసులు ఎక్కడపడితే అక్కడ అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్ తీసుకెళ్లడం దారుణమని సిపిఐ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు సోమవారం ముదిగుబ్బలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణయ్య,డాబా కృష్ణ, కే బాబు, శ్రీరాములు తిప్పయ్య, ఆదెప్ప లక్ష్మీనారాయణ ,తుమ్మల చెన్నప్ప ,లింగప్ప పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర - కదిరి : కదిరి మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రామచంద్ర కుటుంబాన్ని ఆదుకుంటామని టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన ఎగువ పల్లిలో జరుగుతున్న వెంకటరమణ తల్లి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుక రావాలని తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు.

విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండలం కొడికొండ పంచాయతీలో బలిజపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు తెలిసింది పోలీసులు తెలిపిన వివరాల మేరకు యువరైతు విష్ణువర్ధన్ రెడ్డి తన సొంత పనులు కు వెళ్లాడు అయితే అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు గుర్తించారు వెంటనే సంఘటన స్థలానికి గ్రామస్తులు వెళ్లి పరిశీలించగా రైతు మృతి చెందినట్లు తెలిసింది అయితే కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.. అయితే యువ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు.

డ్రైనేజీ ని ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి

కొత్తపల్లి క్రాస్ వరకు డ్రైనేజీ కాలువ ను ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఐ మండల కమిటీ, కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి సోమవారం తాసిల్దార్ సురేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తీర్ణంలో భాగంగా పాత డ్రైనేజీ కాలువను పూడ్చివేశారు డ్రైనేజీ ని ఏర్పాటు చేయకుండా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు రోడ్డుకు ఇరువైపులా నివాసముంటున్న ప్రజానికము డ్రైనేజీ కాలువ లేక నిల్వ ఉన్న బాత్రూం నీళ్లు పోయేదానికి మార్గం లేక దుర్వాసనతో దోమలతో రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారనీ కావున రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు తిమ్మయ్య,మారెప్ప, లింగమయ్య, బాధితులు సత్యనారాయణ, అంజి,ఆది,లక్ష్మీనారాయణ, రెడ్డి,మంజునాథ్, బద్రి,రవి,తదితరులు పాల్గొన్నారు.

రెగ్యూలర్ ఎంపీడీఓ ఉన్నట్లా... లేనట్లా...?

- కొరవడిన అధికారుల పర్యవేక్షణలు
- గ్రామ పంచాయతీల పాలన అస్తవ్యస్తం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల పరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ ఎంపీడీఓ అధికారి ఉన్నట్లా ... లేనట్లా ..? అన్న సందేహం మండల ప్రజల్లో నెలకొంది. గ్రామ పంచాయతీల అభివృద్ధి, పర్యవేక్షణలు, ఇతర అభివృద్ధి పనుల మంజూరు, పరిశీలనలు తదితర కార్యక్రమాల నిర్వహణకు కీలక బాధ్యులు ఎంపీడీఓ అధికారిదే.. కాని రెండు నెలలుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ ఎంపీడీఓ లేకపోవడంతో పాలన అస్తవ్యస్తంగా తయారైందని పలు ప్రజా సంఘాల నాయకులు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడి వ్యతిరేకత , ఎమ్మెల్యే ఆదేశాలతో జిల్లా అధికారులు జూన్ 6న ఎంపీడీఓ పోలప్పను ఇక్కడి నుంచి బదిలీ చేశారు. దీంతో కర్నూలు జిల్లాలో ఎంపీడీఓ గా పనిచేస్తున్న వరలక్ష్మి బదిలీ చేసారు. ఐతే చేరిన రెండు రోజులకే ఎంపిడిఓ వరలక్ష్మి ఆరోగ్య , వ్యక్తిగత కారణాలతో సెలవు పై వెళ్లారు. దీంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న రెడ్డెప్ప కు జిల్లా అధికారులు జులై 6 నుంచి జూలై 18 వరకు ఇంచార్జీ ఎంపీడీఓ బాధ్యతలను అప్పగించారు. ఐతే సెలవు పై వెళ్లిన ఎంపీడీఓ వరలక్ష్మి విధులకు హాజరు కాకపోవడంతో ఉన్నతాధికారులు నల్లమాడ మండల ఎంపీడీఓ కొండప్పకు ఓడిసి మండలానికి ఇన్చార్జి ఎంపీడీఓ బాధితులు అప్పగించారు. అయితే ఇన్చార్జీల పాలనతో పర్యవేక్షణలు కొరవడి, పాలన అస్తవ్యస్తంగా తయారైందని మండల ప్రజలు బహాటంగా విమర్శలు చేస్తున్నారు. మండలానికి రెగ్యులర్ ఎంపిడిఓ అధికారిలేక 60 రోజులు పూర్తైంది. ఇన్చార్జీ ఎంపీడీఓ కొండప్ప చుట్టపు చూపులా వచ్చి పోతుండటంతో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షణలు పూర్తిగా గాడి తప్పినట్లు సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామ పంచాయతీలకు నలుగురు డిడిఓ స్థాయి పంచాయతీ సెక్రటరీలు ఉన్నారు. ఒక్కొక్క సెక్రటరీకి మూడు, నాలుగు పంచాయతీలకు ఇన్చార్జీలుగా బాధ్యతలు ఇచ్చారు. దీంతో సెక్రటరీలకు తీవ్ర పని ఒత్తిడి పెరిగింది. అయితే గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు మరో నలుగురు ఉన్నారు. వీరు పూర్తిగా సచివాలయ విధులకే పరిమితం అవుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా మండలానికి రెగ్యులర్ ఎంపీడీఓను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రెగ్యులర్ ఎంపీడీఓ ను నియమించాలని వామపక్ష పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు అభిప్రాయ పడుతున్నాయి.

వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలిలో సోమవారం శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్తో పాటు వివిధ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్,శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధ్ర నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కలవల సుకన్య జ్ఞాపకార్థం భర్త కలవల మురళీధర్, కుమారుడు కలవల నాగతేజ,కోడలు శర్వాణి, మనవడు కలవల మీ హాను,(సుకన్య సిల్క్స్-ధర్మవరం) వ్యవహరించడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. అంతేకాకుండా ఎక్కడైనా కుటుంబ సభ్యులు ఎవరైనా మృతి చెందితే నేత్రాలు

దానం చేసి రెండు జీవితాలలో వెలుగు నింపాలని తెలిపారు. కంటి పరీక్షలు ఆపరేషన్లు పేదవారికి పూర్తిగా ఆరోగ్య సేవా కార్యక్రమం కింద చేస్తున్నామని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కంటి పరీక్షలు చేసుకొను వారు ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డు తో పాటు మూడు ఫోటోలు కూడా తీసుకొని రావాలని తెలిపారు. చిన్నపిల్లలకి వికలాంగులకు తగిన ప్రాధాన్యత కూడా కల్పిస్తామని తెలిపారు. ఆపరేషన్ తో పాటు రవాణా సౌకర్యం కూడా పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. సత్రశాల ప్రసన్నకుమార్, షోలిగాళ్ళ వెంకటేశులు, గట్టు హరినాథ్, జి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా గుణమును అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరూ సేవా గుణమును అలవర్చుకోవాలని

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు భోజన పంపిణీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం శ్రీ వాసవి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతోందని, దాతలుగా కీర్తిశేషులు కలవల సుకన్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కలవాల నాగతేజ, మిహాన్ సేజ్ నిర్వహించడం జరిగిందన్నారు. ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించుట పేదలకు ఒక వరం లాగా మారిందని తెలుపుతూ వారికి ఆసుపత్రి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఓ వి ప్రసాద్, కార్యదర్శి కాకుమాని విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ లోని దళిత సంఘ నాయకులు అంబేద్కర్ సర్కిల్ నందు సోమవారం ప్రజా గాయకుడు ప్రజానాట్యమండలి గాయకుడు గద్దర్ మృతి తీరని లోటని సాంస్కృతిక రంగానికి విప్లవ ఉద్యమానికి తీరని లోటని ఆయన చేసిన సేవలను కొనియాడుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శివరామకృష్ణ, రవూఫ్, వెంకటేశులు, రామంజి ,సూరి, నర్సింహులు, మారుతి, సుధాకర్, శేషాద్రి ,నరసింహులు ,రవి, ఈశ్వర్, మొదలగువారు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లాకు ఒక న్యాయం శ్రీ సత్యసాయి జిల్లాకు ఒక న్యాయం ఇది సబబేనా

విశాలాంధ్ర - హిందూపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి విడిపోయిన సత్య సాయి జిల్లా వీఆర్ఏ నుండి విఆర్ఓ గ్రేడ్ -2 ప్రమోటీ వీఆర్వో లకు ప్రొబేషన్ డిక్లేర్ చేయలేదు ఇది చాలా అన్యాయం. ఉమ్మడి అనంత పురం జిల్లా శ్రీ సత్య సాయి జిల్లా వీఆర్ఏ నుండి వీఆర్వో లుగా ప్రమోషన్ పొంది సర్వే, సీపీటీ పరీక్షలు పాస్ అయిన వారికి ఇంతవరకు ప్రొబేషన్ డిక్లేర్ కాలేదు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ ప్రమోటి వీఆర్వోలకు ప్రొబేషన్ డిక్లేర్ చేసినారు. ఒక సత్యసాయి జిల్లా మినహా అన్ని జిల్లాలలోనూ ప్రొఫెషన డిక్లేర్ చేశారు. కానీ ఒక సత్య సాయి జిల్లా లో మాత్రమే వీఆర్ఏ నుండి వీఆర్వో లుగా ప్రమోషన్ పొందిన వారికి ప్రవేశం డిక్లేర్ చేయుటలో ఎక్కడ ఆలస్యం అవుతున్నది. అనంతపూరం జిల్లా వారికి ప్రవేశం డిక్లరేషన్ చేస్తూ సుమారు రెండు నెలలు కావస్తున్ననూ, సత్య సాయి జిల్లా ప్రమోట్ విఆర్ఓ లకు డిక్లేర్ కానీ ప్రొబేషన్ ఇంతవరకు జరగలేదు. జూన్ నెల 23 వ తేదీన పోలీసుల వెరిఫికేషన్ పూర్తి అయినా కూడా అధికారులు ఇంకనూ, ప్రొబేషన్ డిక్లేర్ చేయుటలో ఎందువల్ల ఆలస్యం అవుతున్నది, ఎక్కడ ఆలస్యం అవుతున్నది వీరు గత 8 నుండి 10 సంవత్సరాలు పైనే వీఆర్ఏ గా పని చేస్తూ వీఆర్వోగా ప్రమోషన్ వచ్చినా కూడా వీరి జీవితాల్లో వెలుగు నిండలేదు. ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి ఈ పాటికి 6 నెలలు కావస్తోంది అన్ని జిల్లా లో సర్వే ఎగ్జామ్ మరియు సిపిటి పాస్ అయిన వారికి ప్రొఫెషన్ డిక్లేర్ చేసేశారు. కాని ఎందుకని సత్య సాయి జిల్లా వారికి ప్రొఫెషన్ డిక్లేర్ చేయలేదు. ప్రమోషన్ ద్వారా వచ్చి కూడా 15000 రూపాయలతో చాలి చాలని జీతాలతో నాన ఇబ్బందులు పడుతున్నారు, ప్రొఫెషన్ డిక్లేర్ చేస్తే వీరికి స్కేల్ వర్తిస్తుంది. ఎక్కడ అలసత్వం జరుగుతుందో పై అధికారులు స్పందించి ప్రొఫెషన్ డిక్లేర్ చేయాల్సిన అవసరం ఉంది.

శరీర దృఢత్వానికి క్రీడలు అవసరం

విశాలాంధ్ర-బత్తలపల్లి: శరీర దృఢత్వానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని

ఆర్డీటీ క్రీడల శాఖ డైరెక్టర్ సాయి కృష్ణ సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీటి క్రీడామైదానంలో బాలికల గ్రామీణ అథ్లెటిక్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. బత్తలపల్లి ఏరియా నుండి 6 టీములు, ముదుగుబ్బ ఏరియా నుండి 4 టీములు మొత్తం పది టీములు సభ్యులు పాల్గొన్నారు. ఇందులో 100 మీటర్లు, 200 మీటర్లు మరియు 400 మీటర్ల పరుగు 400 మీటర్ల రిలే, లాంగ్ జంప్, షార్ట్ పుట్ ఈవెంట్స్ ఉన్నాయన్నారు. మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,శరీర దృఢత్వానికి, పోటీ తత్వం అలవాటు అవుతుందన్నారు. చదువులతో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. అనంతపురంలో జరిగే పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి వారికి మంచి తర్ఫీదును ఇస్తామన్నారు. ఆస్పత్రి సూపర్నెంట్ జ్యోతి, రీజినల్ డైరెక్టర్ ప్రమీల,ఏటిఎల్ సంజీవరెడ్డి, సీఓలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

10 న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

విశాలాంధ్ర - ఆగళి : రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపుమేరకు కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్ రెడ్డి అధ్యక్షతన సర్పంచ్ లకు మద్దత్తు గా ఈనెల 10 పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. ముఖ్య అతిథిగా ఇంచార్జ్ నాగోతు రమేష్ నాయుడు పాల్గొంటారన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి 14, 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం 2019 -2020 సంవత్సరానికి గాను 2118 కోట్లు 2020 - 2021 ఆర్థిక సంవత్సరానికి 1 837 కోట్లు 2021- 2022 సంవత్సరానికి 1 917 కోట్లు మంజూరు చేసిందన్నారు. 2022 - 2023 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి యు.సి.లు ఇవ్వని కారణంగా 2010 కోట్లు నిధులను

పంచాయతీలకు మంజూరు చేయకుండా ఆపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపింది కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సర్పంచ్ లకు తెలియకుండానే దారి మళ్ళించి పంచాయతీ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ గ్రామ సర్పంచ్ ల వ్యవస్థను ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్పంచ్ ఆందోళనకు భారతీయ జనతా పార్టీ మద్దతునిస్తూ ఆగష్టు 10 వ తేదీన ఉదయం 10-00 గంటలకు సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని సర్పంచులు ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు భారతీయ జనతా పార్టీ చేపట్టుతున్న మహాధర్నాకు అన్ని పార్టీల గ్రామ సర్పంచులు వార్డ్ మెంబర్లు సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు.

రెండు కార్లు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని పోలీస్ స్టేషన్ ముందు ద్విచక్రవాహనంలో వెళుతున్న వ్యక్తిని రెండు కారు ఢీకొనడంతో గాయాలు పాలై చికిత్స పొందుతున్నాడు. హిందూపురం పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన చంద్రశేఖరెడ్డి(60) లేపాక్షి నుండి హిందూపురం వైపు ద్విచక్రవాహనంలో వెళుతున్నాడు. అయితే వెనుక వైపు నుండి వస్తున్న కారు అదుపుకాక పోవడంతో ద్విచక్ర వాహనంను ఢీకొంది. ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తికి కుడిచేయ్యి విరగడంతో పాటు గాయాలు పాలయ్యారు. వెంటనే జాతీయ రహదారి అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో అంబులెన్సు అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి తరలించారు. పరిస్తితి ఆందోళనకరంగా వుండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆస్పత్రికి తరలించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని అగ్రహారం క్రాస్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఉదయం 10:30 గంటల సమయంలో పుట్టపర్తి రూరల్ సిఐరామయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని అగ్రహారం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పాముదుర్తి వైపు వెళ్తున్న రెండు ఆటోలు తనిఖీ చేయగా రెండు ఆటలలో 50 బస్తాల రేషన్ బియ్యం తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సమీప గ్రామాలలో ప్రజల వద్ద కొన్ని అధిక రేటుకు నల్లమడ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి అనే వ్యక్తికి అమ్మడానికి తీసుకువెళుతున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న కేశవ, దుర్గప్పలను అదుపులోకి తీసుకొని ఆటోలను, రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రిజ్వాన్ భాషా కు పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారం

విశాలాంధ్ర-ధర్మవరం: పర్యావరణ పరిరక్షణ కోసం విశేషంగా కృషిచేసి మెరుగైన మానవ జీవనం కోసం కృషి చేసిన వారికి ఇటీవల హిందూపురంలో జిల్లా రచయితల సంఘం, ముస్లిం నగర జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారాలను అందజేశారు. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణకు చేసిన కృషికి గాను ధర్మవరం పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు నందుగల విశ్వ భారతి స్కూల్ అధినేత రిజ్వాన్ భాషాకు ఈ పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కార అవార్డు లభించింది. అనంతరం రిజ్వాన్ భాషా మాట్లాడుతూ తనతో పాటు ఎన్నో విద్యాసంస్థలు ఎన్నో సంవత్సరాలుగా నిర్విరామ కృషిని చేస్తున్నాయని, వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని వారు తెలిపారు.

స్వదేశీ వస్త్రాలను మాత్రమే ఉపయోగించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: భారతదేశంలోని అందరూ కూడా స్వదేశీ వస్త్రాలను మాత్రమే ఉపయోగించాలని లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. స్వాతంత్య సంగ్రామంలో విదేశీ వస్త్ర బహిష్కరణ, స్వదేశీ వస్త్రధారణ పిలుపుతో భారతదేశం యావత్తు చేనేత వస్త్ర తయారీని చేపట్టడం జరిగిందన్నారు. ధర్మవరం పట్టుచీరలు నేడు దేశంలోనే ఎంతో మంచి గుర్తింపు సాధించిందని తెలిపారు. ఇప్పటికే ధర్మవరంలో లక్ష చేనేత కుటుంబాలు ఉన్నాయని చేనేత వృత్తే వీరి ఆధారము, జీవనాధారం అని తెలిపారు. ప్రభుత్వాలు కూడా పూర్తి దశలో చేనేత పరిశ్రమను చేనేత కార్మికులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తదుపరి వ్యాసరచన,చిత్రలేఖములో పాల్గొని,విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. క్రాఫ్ట్ మాస్టర్ నాగరాజు, హిందీ పండిట్ వేణుగోపాలు, శ్రీనివాసులు, ప్రసాద్ బాబు,పిడి.నాగేంద్ర పాల్గొన్నారు.

చేనేత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ధర్మవరం : ఇటీవల పట్టణంలో వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు గోనుగుంట్ల సూర్యనారాయణ పరామర్శిస్తూ ఆర్థిక సహాయాన్ని వారు అందజేశారు. ఆర్థిక సహాయం అందుకున్న వారిలో శారద నగర్ కు చెందిన రమణారెడ్డికి 20వేల రూపాయలు, శారద నగర్కు చెందిన సాకే గంగాధర్ కుటుంబానికి 20వేల రూపాయలు, శాంతి దగ్గరకు చెందిన ఆనంద్ గుడిపాటి కుటుంబానికి పదివేల రూపాయలు, శాంతినగర్ కు చెందిన షాజహాన్ కుటుంబానికి 20వేల రూపాయలు, సంజయ్ నగర్ కు చెందిన బాలాజీ కుటుంబానికి 20వేల రూపాయలు, రాంనగర్కు చెందిన చింతా జగదీష్ కుటుంబానికి 20వేల రూపాయలు, రాంనగర్ కు చెందిన విజయ్ బైక్ ప్రమాదంలో మృతి చెందగా వారికి 20 వేల రూపాయలు, మొత్తం మెరిసి ఒక లక్ష 30 వేల రూపాయలను ఆర్థిక సహాయమును అందించారు. తొలుత జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కదిలిగేటి వద్ద గల నేతను విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మికుల యొక్క కష్టాల సమస్యలను నేటి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు దుయ్యబెట్టారు. చేనేత పరిశ్రమలు కాపాడుకునేందుకు తన వంతుగా తాను రాష్ట్రంలో ఎన్నో పోరాటాలను సల్పడం జరిగిందని, చేనేత కార్మికులందరూ ఐక్యమతంగా ఉన్నప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను ప్రాణమున్నంతవరకు రక్షించుకుంటాం

విశాలాంధ్ర-ధర్మవరం:చేనేత పరిశ్రమను ప్రాణమునంతవరకు రక్షించుకుంటామని పట్టు చీరల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు, పవర్లూమ్స్ అసోసియేషన్ కార్యదర్శి గిర్రాజు రవి, పవర్ లూమ్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలా వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం జాతీయ చేనేతల దినోత్సవం సందర్భంగా వారి కార్యాలయంలో నలుగురు చేనేత కార్మికులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పవర్ లూమ్స్ అసోసియేషన్ కమిటీ వారు గిర్రాజు రవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీర్ భాష, చింతా కృష్ణ, పుత్తా నారాయణస్వామి, పూజారి చౌడయ్య, పూజారి వెంకటరాముడు, చంద్రయ్య,వెంకటరమణ, పల్ల నవీన్ కుమార్ పాల్గొన్నారు.